ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.07.06.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశ రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పునరుద్ఘాటించారు.
2. న్యూఢిల్లీలో నిన్న జరిగిన 4వ భారత్-మధ్య ఆసియా దేశాల సమావేశం లో... అరుదైన భూ ఖనిజాల సంయుక్త అన్వేషణకు ఆసక్తిని కనబరుస్తూ భారత్ మధ్య ఆసియా దేశాలు సంయుక్త ప్రకటన చేశాయి.
3. త్యాగానికి గుర్తైన ఈద్-ఉద్-జుహా పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ మహిళల సింగిల్స్ ఫైనల్స్ పోటీలలో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి ఆర్యానా సెబలంక, ప్రపంచ నెంబర్ 2 క్రీడాకారిణి కోకోగాఫ్ తో ఈ రోజు తలపడుతారు.

-----------------------

**PM-FARMERS**

భారతదేశ రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పునరుద్ఘాటించారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.... దేశంలో కష్టపడి పని చేసే రైతులకు సేవలు అందించడం తమ ప్రభుత్వానికి లభించిన అదృష్టమని మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లలో , దేశంలోని రైతుల శ్రేయస్సు సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టి, వారి అభివృద్ధికి

తోడ్పడిందని తద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధించిందని మోదీ పేర్కొన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే  భూసారం, సాగు  నీటి అవసరాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. రానున్న రోజుల్లో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే ప్రయత్నాలు దేశాభివృద్ధికి తోడ్పడతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.

**NSD**

-----------------------------

## CENTRAL ASIA

అరుదైన భూమి కీలక ఖనిజాల సంయుక్త అన్వేషణకు భారత్ మధ్య ఆసియా దేశాలు ఆసక్తిని కనబరిచాయి. న్యూఢిల్లీలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆధ్వర్యంలో నిన్న జరిగిన 4వ భారత్-మధ్య ఆసియా దేశాల సమావేశం అనంతరం ఈ విషయంపై సంయుక్త ప్రకటన చేశాయి. ఈ సమావేశంలో కజకిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, తుర్క్మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల విదేశాంగ మంత్రులు సంయుక్తంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జైశంకర్ మాట్లాడుతూ....

**-------- బైట్ జైశంకర్ ----------**

కాగా మధ్య ఆసియాతో సంబంధాలు మన దేశానికి కీలకమైనవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గొప్ప ఆర్థిక సంబంధాలు, మెరుగైన అనుసంధానం, పటిష్టమైన రక్షణ భద్రతా సహకారం, కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో సమగ్ర సహకారాన్ని పెంపొందించాలని ప్రధానమంత్రి వారిని కోరారు. ప్రాంతీయ, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో భారత్-మధ్య ఆసియా భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని మధ్య ఆసియా విదేశాంగ మంత్రులు తీవ్రంగా ఖండించారు. భారత్ మధ్య ఆసియా దేశాలు తమ మధ్య గొప్ప ఆర్థిక అనుసంధానం ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల వ్యవస్థ ప్రాముఖ్యతపై చర్చించాయి. మెరుగైన వాణిజం పెట్టుబడులు పర్యాటక రంగం ప్రజా సంబంధాలను ప్రోత్సహించేందుకు జాతీయ కరెన్సీలలో వాణిజ్యం అంతర్గత బ్యాంకు సంబంధాలు మెరుగుపరచాలని నాలుగవ భారత్ మధ్య ఆసియా సమావేశ సంయుక్త

ప్రకటనలో దేశాలు పిలుపునిచ్చాయి

**NSD**

----------------------------

## REV.PREZ-EID-UZ-ZUHA

త్యాగానికి గుర్తైన ఈద్-ఉజ్-జుహా పండుగను దేశవ్యాప్తంగా ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలో, మసీదులలో ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జామ మసీద్ లో ఫతేపురి మసీద్ లోనూ, షాహీ ఈద్గాలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొని ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ త్యాగం, విశ్వాసం, మానవీయ విలువలకు చిహ్నం అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో పేర్కొన్నారు. ఈద్-ఉజ్-జుహా సందర్భంగా దేశ ప్రజలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్... సమాజంలో సామరస్యాన్ని, శాంతి స్థాపనను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్వదినం దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు సానుకూల ప్రభావాన్ని చూపే అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు.

**NSD**

----------------------------

## WORLD BANK-POVERTY RATE

భారత్ లో 2011-2012, 2022-23 మధ్య 269 మిలియన్ల ప్రజలు తీవ్ర పేదరికం నుంచి బయటికి రావడంతో భారత్ పేదరికాన్ని తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించింది. తాజా ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 2011-12లో 27.1 శాతంగా ఉన్న పేదరికం రేటు 2022-23 నాటికి 5.3 శాతానికి తగ్గింది. కాగా 2011-12లో భారత్ లో దాదాపు 344.47 మిలియన్ల ప్రజలు తీవ్ర పేదరికంలో ఉండగా, 2022-23 నాటికి ఆ సంఖ్య 75.24 మిలియన్లకు తగ్గింది. కాగా దేశంలో 2011-12లో 65 శాతం తీవ్ర పేదరికంలో ఉన్న

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు, ఇప్పుడు పేదరికం తగ్గడం గమనార్హం.

**NSD**

----------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------

**PM - G7**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల చివరలో కెనడాలోని కననస్కిస్ లో జరిగే జి7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీతో మోదీ నిన్న ఫోన్లో సంభాషించారు. కెనడాలో ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన కార్నీకి మోదీ శుభాకాంక్షలు తెలిపారు. కననస్కిస్ లో జి7 శిఖరాగ్ర సదస్సుకు తనను ఆహ్వానించినందుకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్ – కెనడా దేశాల మధ్య లోతైన ప్రజాసంబంధాలను శక్తివంతమైన ప్రజాస్వామ్యులుగా నిలిపేందుకు పరస్పరమైన, ఆసక్తికర అంశాలపై చర్చించేందుకు భారత్, కెనడా దేశాలు సంయుక్తంగా కృషి చేస్తాయని మోదీ పేర్కొన్నారు. కాగా ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 శిఖరాగ్ర సమావేశాలు కెనడియన్ ప్రావీన్స్ ఆఫ్ అల్బెర్టాలోని కననస్కిస్ లో జరగనున్నాయి. ఈ సమావేశాలలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటైన భారతదేశం పాల్గొని ప్రపంచ సప్లయ్ చైన్ వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తుందని ఒట్టావాలో జరిగిన విలేకరుల సమావేశంలో కెనడా ప్రధానమంత్రి కార్నీ వెల్లడించారు.

**---------- బైట్ కెనడా ప్రధానమంత్రి కార్నీ ------------**

**NSD**

----------------------------

## SHIVRAJ CHOUHAN-VISIT

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈరోజు మధ్యప్రదేశ్ , లోని sehore జిల్లాలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో చౌహాన్ సేహోర్, ఇచువర్ జిల్లాలో నిర్వహించే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా 51 కోట్ల రూపాయలకు పైగా విలువచేసే పలు అభివృద్ధి ప్రాజెక్టులకు, శివరాజ్ సింగ్ చౌహన్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ తో కలిసి భూమి పూజ చేస్తారు. అనంతరం ఇచ్వర్లో vikasit krishi sankalp Abhiyan ఉద్దేశించి చౌహన్ ప్రసంగిస్తారు. ఈ సాయంత్రం భౌకేడి జిల్లాలో రైతులతో మంత్రి సంభాషిస్తారు.

**NSD**

----------------------------

## MAHARASHTRA NAXALITES

మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో కోటి రూపాయలకు పైగా రివార్డు ఉన్న 12 మంది నక్సలైట్లు ఆయుధాలను వీడి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, భద్రతా దళాల సమక్షంలో లొంగిపోయారు. మహారాష్ట్ర, చత్తీస్ గడ్ సరిహద్దున ఉన్న మారుమూల కవాండే గ్రామాన్ని ఫడ్నవీస్ సందర్శించారు. కాగా, మారుమూల నక్సల్ ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో పర్యటించిన తొలి ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్ నిలిచారు. గడ్చిరోలి జిల్లా యంత్రాంగం, పోలీస్, భద్రతా దళాల ముందు లొంగిపోయిన ఈ 12 మంది నక్సలైట్లకు ముఖ్యమంత్రి ఫడ్నవీస్ రాజ్యాంగం కాపిని అందజేశారు.

**NSD**

----------------------------

## WHO INDIA'S COLLABORATION

జెనీవాలో జరిగిన 8వ విపత్తు నిర్వహణ కోసం ప్రపంచ వేదిక సమావేశం సందర్భంగా ప్రపంచ

ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ గెబ్రియాసిస్ Tedros Adhanom Ghebreyesus) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రధాన కార్యదర్శి పికె మిశ్రాతో సమావేశమయ్యారు. ప్రపంచ ప్రజా ఆరోగ్య అంశాలు, జామ్ నగర్ లోని WHO గ్లోబల్ ట్రెడిషనల్ మెడిసిన్ సెంటర్ పై ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO తో భారత్ సహకారం గురించి వారు చర్చించారు.

**NSD**

----------------------------

**DAY. FRENCH OPEN**

ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ మహిళల సింగిల్స్ ఫైనల్స్ పోటీలలో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి ఆర్యానా సెబలంక, ప్రపంచ నెంబర్ 2 క్రీడాకారిణి కోకోగాఫ్ తో తలపడుతారు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఈ సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా అంతకుముందు జరిగిన సెమీ ఫైనల్స్ లో బెలారస్ కు చెందిన సెబలంక ఫిఫ్త్ సీడ్ ఇగ swaitek ను7-6, 4-6, 6-0 స్కోర్ తో ఓడించగా, అమెరికాకు చెందిన గఫ్ 6-1, 6-2 పాయింట్లతో ఫ్రాన్స్ కు చెందిన లాయిస్ బాయిసన్ ను ఓడించి ఫైనల్స్ కు చేరుకున్నారు.

**NSD**

----------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం *7* గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

-------------

Prime Minister Narendra Modi will attend the G7 Summit at Kananaskis in Canada later this month. Mr. Modi yesterday received a call from Canadian Prime Minister Mark Carney. In a social media post, Prime

Minister Modi congratulated Mr. Carney on his recent election victory and thanked him for the invitation to the G7 Summit in Kananaskis. Mr. Modi added that India and Canada will work together with renewed vigour, guided by mutual respect and shared interests, as vibrant democracies bound by deep people-to-people ties. The Prime Minister said that he looks forward to meeting the Canadian Prime Minister at the summit.

The Group of Seven summit will be held at Kananaskis in the Canadian province of Alberta, from 15th to 17th of this month.

Talking to reporters in Ottawa, Prime Minister Carney said, the G7 summit will focus on forging partnerships with emerging and developing nations. He said India should be at the table as the country is one of the largest economies in the world and plays a key role in global supply chains.

**<><><>**

India and Central Asian countries have expressed interest in joint exploration of rare earth and critical minerals. In the Joint Statement released following the 4th meeting of India-Central Asia Dialogue held in New Delhi yesterday under the chairship of External Affairs Minister Dr S Jaishankar, the participating nations encouraged exchange of delegations to explore new areas of cooperation in critical minerals. Foreign Affairs Ministers of Kazakhstan, the Kyrgyz Republic, Tajikistan, Turkmenistan, and Uzbekistan attended the meeting.

**<><><>**

Twelve hardcore Naxalites, carrying a collective reward of more than one crore rupees laid down their arms and surrendered before the security forces yesterday in the presence of Maharashtra Chief Minister Devendra Fadnavis in Gadchiroli district of the state.

Mr Fadnavis visited remote Kawande village in the district, located on the Maharashtra-Chhattisgarh border, becoming the first Chief Minister to enter this remote Naxal-affected region.

During the visit, 12 dreaded ultras laid down their weapons and surrendered before the Gadchiroli district administration, police and security forces.

**<><><>**

Eid-uz-Zuha, the festival of sacrifice or Baqrid is being celebrated with religious fervour and gaiety in various parts of the country today. The faithfuls are offering prayers in Eidgahs and mosques.

In national capital Delhi, devotees have gathered in large numbers at

the Jama Masjid, Fatehpuri mosque and Shahi Eidgah to offer prayers on the occasion.

Meanwhile, President of the Islamic Center of India Maulana Khalid Rashid Farangi Mahali issued a set of guidelines for the festival and urged the community to adhere to them in the spirit of harmony and discipline.

**[(null) - 0815 -KHALID RASHID FARANGI / EID LKO - ]**

**<><><>**

**SANT** **DP-II**

**07.06.2025**

**DAY. FRENCH OPEN**

In French Open Tennis, World No. 1 Aryna Sabalenka will take on World No. 2 Coco Gauff in the highly anticipated women's singles title clash, this evening. The match will begin at 06:30 PM IST.

Sabalenka of Belarus reached the final beating Polish player and fifth seed Iga Świątek, 7-6, 4-6, 6-0 while American Gauff defeated unseeded Lois Boisson of France 6-1, 6-2 in the semifinals.

In Men's Singles, World No. 1 Jannik Sinner will face defending champion Carlos Alcaraz in the final tomorrow. Sinner defeated Novak Djokovic in straight sets 6-4, 7-5, 7-6(3) in the semifinals. It was a landmark win for the 22-year-old Italian, who became only the second man from his country to reach the French Open final. Alcaraz reached the final after his semifinal opponent, Lorenzo Musetti, retired due to injury.

In the Mixed Doubles final, the third-seeded Italian duo, Sara Errani and Andrea Vavassori, claimed the title with a commanding 6-4, 6-2 victory over the fourth-seeded American pair, Taylor Townsend and Evan King.

**MAYUR/CB/NET/1110**

**SANT** **DP-I** **07-06-2025**

**PM-FARMERS**

Prime Minister Narendra Modi today reaffirmed the government's commitment to the welfare of Indian farmers. As the NDA government at the Centre completes 11 years in office, Mr. Modi said that it is a privilege for the government to serve the country's hard working farmers. The Prime Minister highlighted that for the past 11 years, various government's initiatives have boosted prosperity for farmers and also ensured an overall transformation of the agriculture sector. He said that the government has focussed on issues like soil health and irrigation, which have been greatly

beneficial. Mr. Modi added that the government efforts towards farmer welfare will continue with greater vigour in the times to come.

**AKSHIT/1039**

**SANT::HC DP-I**
**07.06.2025**
**SHIVRAJ CHOUHAN-VISIT**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan is on a day-long visit to Sehore district in Madhya Pradesh today. Mr Chouhan will participate in several programmes in Sehore and Ichhawar this afternoon.

He will also perform Bhoomi Pujan for development works worth more than 51 crore rupees along with Chief Minister Dr Mohan Yadav.

Apart from addressing the Viksit Krishi Sankalp Abhiyan at Ichhawar, Mr Chouhan will interact with farmers at the Kisan Chaupal in Bhaukhedi in the evening.

**<><>Sanjeev Sharma, Bhopal, MAIL, 1158 HRS**

**SANT DP-II 07.06.2025**
**WORLD BANK-POVERTY RATE**

India has made remarkable progress in reducing extreme poverty, with 269 million people moving out of it between 2011-12 and 2022-23. According to the latest World Bank data, extreme poverty rate dropped significantly from 27.1 percent in 2011-12 to just 5.3 percent in 2022-23.

In 2011-12, around 344.47 million people in India were living in extreme poverty. By 2022-23, that number fell sharply to 75.24 million.

Much of this progress came from states like Uttar Pradesh, Maharashtra, Bihar, West Bengal, and Madhya Pradesh, which together accounted for 65 percent of India’s extreme poor in 2011-12. These states contributed to two-thirds of the total poverty reduction over the past decade.

**MAYUR/IANS/1022**